TIMES OF VARTHA (16-04-24)f_times of varha main (13-2).qxd 4/16/2024 7:49 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 16 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 278 | పేజీలు 08 | వెల : 6/-


## 14 ఎంపీ సీట్లు గెలిపిస్తే

# ముదిరాజ్ బిడ్డను మంత్రి చేస్తాం..


### బీజేపీకి బీఆర్ఎస్ తాకట్టు: సీఎం రేవంత్‌రెడ్డి

### నారాయణపేట జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి

### 5 స్థానాల్లో కాంగ్రెస్‌ను అడ్డుకుని బీజేపీని గెలిపించేందుకు కుతంత్రాలు

### ఆగస్టు 15 లోపు ఏకకాలంలో

### రూ.2 లక్షల రుణమాఫీ అమలు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బలహీన వర్గాలకు చట్టసభల్లో అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే. రజకబిడ్డ అయిన వీర్లపల్లిని, ముదిరాజ్ బిడ్డ శ్రీహరిలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపించాం. తెలంగాణలో 10 శాతం ఉన్న ముదిరాజ్‌లను కేసీఆర్ విస్మరించారు. కానీ కాంగ్రెస్ ముదిరాజ్ బిడ్డను ఎమ్మెల్యే చేయడంతోపాటు మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్‌కు అవకాశం కల్పించాం. మెదక్‌లో నీలం మధును, మహబూబ్‌నగర్ లో వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి. ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీ-ఏకు మార్చడంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. కేసీఆర్ నిర్లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించకపోవడం వల్లే లక్షలాది ముదిరాజ్ బిడ్డలకు ఉద్యోగాల్లో అన్యాయం జరిగింది. ఇప్పటికైనా బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చాలంటే.. మంచి వకీళ్లను పెట్టి మీ వాదన బలంగా వినిపించాలంటే వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలిపిస్తే ఆగస్టు 15లోపు ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేసే బాధ్యత నాది. ఆయన నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "బీఆర్ఎస్‌ను ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రధాని మోదీకి తాకట్టు పెట్టారు. కవితకు బెయిల్ వచ్చేందుకు కోసమని కాంగ్రెస్‌ను ఓడించేలా చీకటి ఒప్పందం చేసుకున్నారు. మహబూబ్ నగర్, చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి, జహీరాబాద్ లోక్‌సభ సీట్లలో బీజేపీని గెలిపించేందుకు సుపారీ తీసుకున్నారు. బీఆర్ఎస్‌ను బొందపెట్టి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద తాకట్టు పెట్టారని టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో మాట్లాడారు. 'లక్షలాది మంది కార్యకర్తలు, ఇతర పార్టీల నేతలు జైలుకు పోయినా కేసీఆర్‌కు దుఖం రాలేదు. నా బిడ్డ లగ్గం ఉన్నా నన్ను వదలకుండా జైల్లో పెట్టించారు. అప్పుడు కూడా ఆయనకు బాధ కలగలేదు. కానీ ఆయన బిడ్డ జైలుకు పోగానే మోదీ దగ్గర తెలంగాణను తాకట్టు పెట్టారు. ఇది తెలంగాణ ఆత్మ గౌరవానికి మంచిదా? బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఆ 5 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలిసి.. పాలమూరులో బీజేపీకి ఓట్లు వేయాలంటూ బీఆర్ఎస్ నాయకులు సొంత పార్టీ కార్యకర్తలకు చెప్తున్నారు. చేవెళ్లలోనూ బీఆర్ఎస్ లీడర్లను బీజేపీకి లొంగి పొమ్మంటున్నారు. భువనగిరి, మల్కాజ్‌గిరి, జహీరా బాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం. ఈ స్థానాల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీస్తే.. రేవంత్‌ను దెబ్బతీయొచ్చనే ఆలోచన చేస్తు న్నారు. నా మీద కోపముంటే నాతో కొట్లాడండి.. మా కార్యకర్తలతో కొట్లాడండి.. మేం తప్పు చేస్తే ప్రజలకు చెప్పండి. వంద రోజుల్లోనే నన్ను గద్దె దించాలని అంటున్న కేసీఆర్.. పదేళ్లుగా గద్దె మీద ఉన్న మోదీని ఎందుకు గద్దె దించాలని అనట్లేదు?

#### ఎస్సీ వర్గీకరణ చట్టం బాధ్యత మాదే..

ఎస్సీ వర్గీకరణపై కేసీఆర్ పదేళ్లుగా సుప్రీంలో కేసు వాదించకపోతే.. ఉద్ధండులైన న్యాయవాదులతో నేను వాదన వినిపించా. ఎస్సీ వర్గీకరకణ కోసం కొట్లాడిన ఓ వ్యక్తి మోదీకి ఓటేయాలని అంటున్నారు. మరి ఆయనను కేసీఆర్ అరెస్టు చేయించిననాడు ఎవరూ పలకరించలేదు. నేను బెయిల్ ఇప్పించా. పోలీసుల నిర్బంధం కొనసాగుతున్నా.. పరేడ్ గ్రౌండ్స్‌లో ధర్మ యుద్ధం కార్యక్రమానికి అండగా నిలిచా. సిరిసిల్ల రాజయ్యకు ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా.. అడ్లూరి లక్ష్మణ్‌కు విప్‌గా, పాల్వాయి రజనికి టీఎస్‌పీఎస్సీ మెంబర్‌గా, ప్రీతం కుమార్‌కు చైర్మన్‌గా అవకాశం ఇచ్చాం. రానున్న రోజుల్లో కూడా పార్టీ తీసుకునే నిర్ణయాల్లో, నియామకాల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తాం. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది.

#### పాలమూరులో డీకే అరుణ కుట్రలు..

డీకే అరుణ బీజేపీ ముసుగులో బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్‌రెడ్డిని పడగొట్టాలని.. బలహీనం చేసి, పాలమూరును ఎండబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. మేం కురుమ యాదవులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని గద్వాలలో సరితకు టికెట్ ఇస్తే.. గద్వాల కోటలో కుట్రలు చేశారు. అరుణ నాయకత్వంలో బీజేపీ ఓట్లు బీఆర్ఎస్‌కు వేయించి ఓడగొట్టారు. సరిత గెలిస్తే మంత్రి అయ్యేవారు.

బలహీన వర్గాల వ్యతిరేకి డీకే అరుణ: వంశీచంద్‌రెడ్డి

డీకే అరుణ బలహీనవర్గాల వ్యతిరేకి అని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి మండిపడ్డారు. "అరుణమ్మ

మిగతా 2లో..

## ఈ ఏడాది సాధారణం కన్నా

# ఎక్కువ వానలు



### ఐఎండీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్(జూన్-సెప్టెంబరు)లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) సోమవారం తెలిపింది. ఆగస్టు-సెప్టెంబరు మధ్యలో లానినా ప్రభావంతో ఎక్కువ మోతాదులో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దేశంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం(1970-2020) 87 సెంటీ మీటర్లు కాగా, ఈ ఏడాది 106 శాతం అధికంగా(సుమారు 92 సెం.మీ.) వర్షపాతం నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. దశాబ్దకాలంలో ఐఎండీ వార్షిక తొలిదశ అంచనాల్లోనే సాధారణం కన్నా అధిక వర్షపాతాన్ని ప్రకటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# మళ్లీ తీహార్ జైలుకు కవిత



- 9 రోజుల జ్యుడీషియల్ కస్టడీ
- ఇది బీజేపీ కస్టడీ : కవిత
- కోర్టు ప్రాంగణంలో మాట్లాడడంపై స్పెషల్ జడ్జి సీరియస్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మళ్లీ తీహార్ జైలుకి తరలించారు. ఇప్పటికే ఈడీ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఆమెను సీబీఐ కస్టడీకి అనుమతివ్వగా సీబీఐ విచారించింది. కస్టడీ ముగియడంతో సోమవారం సీబీఐ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ప్రవేశపెట్టారు. కోర్టు మళ్లీ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈసారి సీబీఐ దాఖలు చేసిన కేసులో ఆమెకు తొమ్మిది రోజులు కస్టడీ విధిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ ఏప్రిల్ 23 వరకు ఉండటంతో అప్పటి వరకు ఈ కస్టడీ విధిస్తున్నట్లు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 23న చేపడతామని స్పష్టం చేసింది. సీబీఐ స్పెషల్ కోర్టు స్పెషల్ జడ్జి కావేరి బవేజాకు సీబీఐ తరపున సీనియర్ న్యాయవాది పంకజ్ కుమార్ వాదనలు వినిపించారు. కవిత మూడు రోజుల విచారణతో పాటు, కేసు పూర్వాపరాలు, ఎవిడెన్స్, కేసు పురోగతి, ఇతర అంశాలతో మొత్తం 11 పేజీల రిమాండ్ కాపీని కోర్టుకు సమర్పించారు. జ్యుడీషియల్ కస్టడీ అప్లికేషన్‌లో కీలక అంశాలు పేర్కొంటూ విచారణ సమయంలో లిక్కర్ స్కాంకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను కవిత ముందు ఉంచి ప్రశ్నించిన్నట్లు తెలిపారు. కానీ కవిత విచారణకు సహకరించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల గురించి కవితను ప్రశ్నించినట్లు తెలిపారు. అలాగే మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శరత్ చంద్రారెడ్డి, బుచ్చిబాబు, విజరు నాయర్ సహా నిందితులతో జరిగిన సమావేశాల గురించి కవితను ఇంటరాగేషన్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కానీ నగదు బదిలీల గురించి కవిత సరైన సమాధానాలు ఇవ్వలేదని, ఉద్దేశపూర్వకంగా తమను తప్పు దోవ పట్టించే సమాధానాలు ఇచ్చారని ఆరోపించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం కవితకు 9 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు విడుదల చేసింది. అనంతరం ఆమెను పోలీసులు తీహార్ జైల్ కు తరలించారు.

## పారాబాయిల్ బియ్యం సేకరణకు

# కేంద్రం ఆమోదం..

### తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల

### పారాబాయిల్ బియ్యం సేకరణకు ఆమోదం

### ఆదేశాలు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

### పీయుష్ గోయల్‌కు ధన్యవాదాలు తెలిపిన కిషన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

2023-24 ఖరీఫ్, రబీ సీజన్‌లకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్ రైస్ సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకు గానూ కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి పీయుష్ గోయల్‌కు కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ధన్యవాదములు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసు కున్న నిర్ణయం కారణంగా తెలంగాణ రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా కనీస మద్దతు ధరను, రాష్ట్ర ప్రభుత్వం హామీగా ఇచ్చిన రూ. 500 బోనస్ ను చెల్లించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల నుంచి వరిధాన్యాన్ని వెంటనే సేకరిం చాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు లబ్ధి చేకూరేందుకు వీలున్న అన్ని మార్గాల్లో కేంద్ర ప్రభుత్వం తనవంతు కృషిచేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
16-04-2024
2

## బీ.ఎస్.పి నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇటీవల బీ.ఎస్.పి పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బీ.ఎస్.పి పార్టీ డిస్టిక్ మహిళా ఇన్చార్జ్ అరుణ జ్యోతి, బి ఎస్ పి బీసీ సెల్ ప్రెసిడెంట్ వీణ గౌడ్, గంగామణి, భాగ్య, విజయ, స్వాతి, శారద ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన గులాబీ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని విధిస్తోంది

**ఉపా చట్టాన్ని ఉపయోగించి ప్రశ్నించే గొంతుకను నొక్కడం ప్రభుత్వానికి అలవాటుగా మారింది**

**ఫాసిజం వైపు అడుగులేస్తున్న మోడీ**

**పుస్తకావిష్కరణ క్రమంలో న్యాయవాది, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి మాధవరావు**

**అప్పటి ఎమర్జెన్సీలో ఇందిరా గాంధీని ఓడించారు, అదే పరిస్థితి ఇప్పుడు మోడీకి ఎదురవుతుంది**

**జీవివి జాతీయ నాయకుడు డాక్టర్ రామ్మోహన్రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నాటి ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ నుంచి నేటి అప్రకటిత మోడీ ఎమర్జెన్సీ వరకు జరిగిన పరిణామాలను విశ్లేషిస్తూ ప్రముఖ జర్నలిస్టు ప్రభీర్ ప్రోకాయిస్త రచించిన "అలుపెరుగని పోరాటం" పుస్తకాన్ని ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి మాధవరావు చేతుల మీదుగా మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ కాలంలో ప్రజల హక్కులు ఎలా హరించబడ్డాయో, ప్రజలపై నిర్బంధాలే ఎమర్జెన్సీ కాలంలో మీసా చట్టాన్ని ఉపయోగించుకొని వేలాది మందిని అక్రమ అరెస్టులు చేశారని అదే రీతిలో మోడీ ప్రభుత్వం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని విధించి ప్రశ్నించే వారిని దేశం కోసం హక్కుల కోసం పోరాడుతున్న వారిని ఉపా చట్టాన్ని ప్రయోగించి, గొంతుకను నొక్కడం ప్రభుత్వాలకు అలవాటుగా మారిందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా కొన్నిసార్లు చట్టం కూడా న్యాయం చేసే బాధ్యతను మరుస్తుందని ఈ పుస్తకంలో వెల్లడించారనీ అని అన్నారు. అదేవిధంగా భీమ్ కోరేగావ్ ఘటనలను పొందుపరిచారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారనే నెపంతో న్యూస్ క్లిక్ ఎడిటర్ అయిన ప్రభీర్ పుర్కాయస్థ ఆఫీసులో ఎన్ఐఏతో దాడులు జరిపించి ఉపా చట్టం కింద అరెస్టు చేయించడం కేంద్రం పిరికిపందచర్యగా అభివర్ణించారు. డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకుడు డాక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ మత ప్రాతిపదికన సమాజాన్ని చీల్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని దీనిని ప్రజలు తప్పక ఓడిస్తారని ఆయన అన్నారు. నాటి ఎమర్జెన్సీ కాలంలో ప్రజలు ఇందిరా గాంధీని ఓడించారని అదే పరిస్థితి నేడు ప్రజలు మోడీని వారి విధానాలన్నీ తప్పక తిరస్కరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కె. రామ్మోహన్రావు, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులు హుస్సేన్, ఈ వి ఎల్ నారాయణ, బన్సీలాల్ రాజేంద్ర, ప్రసాద్ రావు, నూర్జహాన్, సిర్ప లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బాజిరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల శ్రీ భక్త మార్కండేయ మందిరంలో నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అఖిల భారత భక్త మార్కండేయ నిజామాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో పట్టణ పద్మశాలి సంఘం సభ్యులందరూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం బాజిరెడ్డి గోవర్ధన్ ను పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పట్టణ పద్మశాలి అధ్యక్షుడు గుజ్జేటి వెంకట నర్సయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

**మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.., జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుంచి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాలు వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వల గురించి ఆరా తీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దిశగా, పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ కోటేశ్వర్ రావు, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సుదర్శన్, వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



**నిజామాబాద్ బస్టాండ్, రైల్వే స్టేషన్లో ఫైర్ ఫైటింగ్ అవగాహన కార్యక్రమాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లా ఫైర్ ఆఫీసర్ జి. మురళి మనోహర్ రెడ్డి నేతృత్వంలో సహాయక ఫైర్ ఆఫీసర్ వి. భాను ప్రతాప్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలిరోజైనా సోమవారం నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంగణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలను నివారించే విధానాలను తెలియజేసే ఫైర్ ఫైటింగ్ విన్యాసాలు ద్వారా అవగాహన కల్పించారు. అదేవిధంగా మన నివాస ప్రాంతాల్లో సంభవించే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ వాటిని నివారించే పద్ధతులను తెలియజేశారు. అంతేకాకుండా ప్రమాదాలు సంభవించకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ విన్యాసాలు, అవగాహనను నిజామాబాద్ బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలోని ప్రయాణికులు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం నిజామాబాద్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానీరెడ్డి ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రయాణికులకు అవగాహన కల్పించే విధంగా పలుచోట్లలో వాల్పోస్టర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది, రైల్వే స్టేషన్ సిబ్బంది, బస్టాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పక్కాగా పరిశీలించుకోవాలి**

**తప్పిదాలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలతో పకడ్బందీగా వ్యవహరించాలి**

**ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలి**

**ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సమీక్ష, అధికారులకు దిశా నిర్దేశం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సాయంత్రం నిజామాబాద్ లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 18న విడుదల కానుండగా, ఆ రోజు నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పక్కాగా పరిశీలించుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా చేపట్టిన చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాల కల్పన, ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన సిబ్బందికి శిక్షణ తరగతులు, తనిఖీ బృందాలు, చెక్ పోస్టులు, భద్రతాపరమైన చర్యలు, ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం నిల్వలు, ఇతర విలువైన వస్తువులు తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఎక్కడ కూడా, ఏ దశలోనూ తప్పిదాలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ విషయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, స్వీప్ అధికారి సురేష్ కుమార్, ఆర్డీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన కౌలు రైతుకు ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన కౌలు రైతు అకాల వర్షంతో పంటమొత్తం నష్టపోయాడు. దీంతో సమాచారం తెలుసుకున్న బీజేపీ పార్టీ బోధన్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్ వాట్సాప్ ద్వారా,సోషల్ మీడియా ద్వారా కౌలు రైతుకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని దాతలను కోరాడు. దీంతో స్పందించిన దాతలు తలా కొంత పోగేయడంతో మొత్తం 68వేలు జమయ్యాయి. సోమవారం ఆమొత్తాన్ని శ్రీధర్ ఆ కౌలు రైతుకు పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో అన్నదాతలు నష్టపోయారు. కొందరు పెద్ద రైతులు, చిన్న సన్నకారు రైతులు సైతం అకాల వర్షాలతో పెద్దఎత్తున నష్టపోయారు. అంతే కాకుండా తమకు స్వంత భూమి లేకున్నా కొందరు కౌలు రైతులు కౌలుకు తీసుకొన్న భూమిలో పంటను పండించి ఎంతో కొంత ఆర్థికంగా అభివృద్ధి చెందుదాం అనుకొంటే అకాల వర్షాలతో నిండా ముంచేసింది. లాభం సంగతి అటుంచితే పంటపై పెట్టుబడి కూడా రాకుండా పోయి పూర్తిగా నష్టాల్లోకి వెళ్లిపోయారు. అలాంటి వారిలో సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన సాయిలు అనే కౌలు రైతు అకాల వర్షాలతో తాను వేసిన 12 ఎకరాల్లో వరిపంట నష్టపోయాడు. సాయిలు తనకు స్వంత భూమి లేకున్నా 12ఎకరాల పంటభూమిని కౌలుకు తీసుకొని వరిపంట వేసాడు. ఈక్రమంలో పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం కురియడంతో పంటమొత్తం నష్టపోయాడు. దీంతో దీనావస్థలోకి వెళ్లిన కౌలు రైతుకు అండగా నిలిచేందుకు ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామ మాజీ సర్పంచ్,బీజేపీ పార్టీ బోధన్ నియోజక వర్గ కన్వీనర్ కూరేళ్ల శ్రీధర్ ముందుకు వచ్చి దాతల ద్వారా విరాళాలు సేకరించి కౌలు రైతు సాయిలుకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేయడం పట్ల అటు కౌలు రైతు సాయిలు కుటుంబీకులు హర్షం వ్యక్తం చేస్తుండగా ఇటు కూరేళ్ల శ్రీధర్ చేసిన ప్రయత్నాలపై పలువురు అభినందిస్తున్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అగ్నిమాపక శాఖ బోధన్ ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. సోమవారం బోధన్ అగ్నిమాపక శాఖ అధికారి గంగాధర్ దాస్ నేతృత్వంలో పట్టణంలోని కొత్త బస్టాండ్, రైల్వే స్టేషన్లలో గల ప్రయాణికులకు కరపత్రాలు అందిస్తూ ఫైర్ ఫైటింగ్, ఇతర అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నర్సయ్య, మోసిన్ ఖాన్, రషీద్, రమేష్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ లో పలువురు చేరికలు.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల గొటుముకుల గ్రామము నుండి 50 మంది భారతీయ జనతా పార్టిలో చేరారు, అంకపూర్ లో గల,ఆర్మూర్ ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి నివాసంలో గొటుముకుల గ్రామం నుండి తెరాస, కాంగ్రేస్, పార్టీలకు చెందిన 50 మంది సోమవారం బీజేపీ లో చేరారు. వీరు మాజీ ఎంపీటీసీ గలిగి గంగాధర్, శ్రీకాంత్,ఆధ్వర్యములో చేరారు . వీరికి ఆర్మూర్ ఎమ్మెల్లె పైడి రాజేష్ రెడ్డి బీజేపీ కండువ కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ,మోదీ ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరినట్లుతెలిపారు . ఈ కార్యక్రమములో మండల బీజేపీ అధ్యక్షులు రామవత్ సురేష్, కొండూర్ ఎంపీటీసీ రాజు, గంగారెడ్డి, నర్సాగౌడ్, సంతోష్,తదితరులు యున్నారు.



TIMES OF VARTHA (16-04-24)f_times of varha main (13-2).qxd 4/16/2024 7:49 AM Page 3





# నేను పక్కా లోకల్....

**బుల్లెట్ దిగినా బుల్లెట్ కు భయపడని వ్యక్తిని**

**సిరికొండ, బాల్కొండ ప్రాంత ప్రజలు**

**రాజకీయంగా ఎదగడానికి పునాదులు వేశారు**

**ఆశీర్వదించండి సేవకుడిగా పనిచేస్తా**

**పార్లమెంట్ సమావేశాలు నడిచినప్పుడు ఢిల్లీలో..**

**మిగతా రోజులు జిల్లా ప్రజలతో ఉంటా**

**పార్టీ సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావేశంలో**


**బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నేను పక్కా లోకల్... స్థానిక రాజకీయాల్లో ఈ నియోజకవర్గంలోనే కొనసాగిందని, గతంలో తుపాకి గుండ్లకు సైతం భయపడకుండా వాటిని ఎదుర్కొన్న వ్యక్తినని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం భీంగల్ మున్సిపాలిటీ సన్నాహక బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ ఎంపీ కే. ఆర్. సురేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. సిరికొండ, బాల్కొండ ప్రాంత ప్రజలు రాజకీయంగా ఎదగడానికి పునాదులు వేశారని, సర్పంచ్ నుంచి మొదలుకొని ఎమ్మెల్యే వరకు, రాజకీయంగా ఎదగడానికి సరికొండ, బాల్కొండ ప్రాంత ప్రజలే కారణం అని ఆయన గర్వంగా చెప్పారు. నేను పక్కా లోకల్... బుల్లెట్టు దిగినా బుల్లెట్ కు ఎదురు నిలబడి ప్రాణాలకు తెగించి నిలబడ్డ వ్యక్తిని అని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తూపాకి రాముడు బుట్టచోరు మాటలు 'ఆరు గ్యారెంటీ'లతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ నేటికీ 120 రోజులు గడుస్తున్న ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏవైతే ఇస్తానని ఇవ్వలేదో ప్రతి ఒక్క గ్రామంలో చర్చ పెట్టాలన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ఆయన సూచించారు. పేదలకు కల్యాణలక్ష్మి కింద రూ. లక్షతోపాటు తులం బంగారం ఇప్పటి వరకు ఎందరికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, మహిళలకు పెన్షన్, రైతులకు రుణ మాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి స్పందన కరువైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఒక్కసారి కూడా కరెంట్ పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గ్రామాల్లో తరచూ కరెంట్ కోత పడుతుందని రైతులు తన దృష్టికి తీసుకవచ్చినారని తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని రోజులు పరిపాలిస్తుందో ఆ పార్టీ నాయకులకే తెలియదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని, పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీ నుంచి వెళ్లిన వారి గురించి ఆలోచించకుండా గెలుపు కోసమే ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు లకు 24 గంటల కరెంట్,ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. బాల్కొండ నుంచి అత్యధిక మెజార్టీ ఓట్లు రావాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే తన గెలుపునకు పునాదులవుతాయని తెలిపారు. తనను ఆశీర్వదిస్తే ఢిల్లీలో తెలంగా ణపై మాట్లాడే అవకాశం ఉంటుందని,ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. స్థానికంగా ఉన్న నిజామాబాద్ ఎంపీ చేసింది శూన్యమని,ఏ ఒక్క గ్రామానికి వెళ్లి చేసిందిలేదని,సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారాలు చెప్పడం తప్ప ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఐదు సంవత్సరాలు గడిచిపోయింది ఇంకా రాలేదన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వచ్చావని నిలదీయండి,ఎండగట్టండి అని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఆయన మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరనున్న మాజీ ఇంచార్జ్ డిసిసి దాసరి నర్సింలు



**వ్యక్తిగత కారణాలవల్ల బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి**

**త్వరలోనే తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతానని స్పష్టత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గతంలో కాంగ్రెస్ పార్టీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ అధ్యక్షునిగా వ్యవహరించిన దాసరి నర్సింలు తిరిగి ఆ పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధుల ప్రోత్బలంతో టిఆర్ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. 1969 సంవత్సరంలో ఇంచార్జ్ డిసిసిగా వ్యవహరించానని తెలిపారు. అప్పట్లో డిసిసి అధ్యక్షునిగా ఉన్న మాధవరావు దేశ్ పాండే రాజీనామా చేయడంతో ఆస్థానంలో ఆయన ఇన్చార్జిగా వ్యవహరించారని తెలిపారు. అంతేకాకుండా అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి హయాంలో 1963 లో యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగాను పనిచేశానన్నారు. ఇదిలా ఉండగా 2018 ఎంపీ ఎన్నికల్లో అప్పటి పార్టీ నాయకుల ప్రోత్బలంతో టిఆర్ఎస్ పార్టీలో చేరాల్సి వచ్చిందన్నారు. ఆ పార్టీలో చేరినప్పటికీ ఎటువంటి పదవులు ఆశించకుండా తెలంగాణ పై ఉన్న అభిమానంతో పార్టీ కోసం పని చేశానన్నారు. అయితే వ్యక్తిగత కారణాలవల్ల ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పార్టీ అధ్యక్షునికి లేఖ పంపినట్లు తెలిపారు. అయితే త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధినాయకుల చే పలువురితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన వెల్లడించారు.

## నేడు బిక్కనూర్ మండల కేంద్రానికి షబ్బీర్ అలీ రాక



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రానికి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ వస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి తెలిపారు. పట్టణంలో ఎస్ వి గార్డెన్ లో పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.

## పిఎంపి సభ్యులపై ప్రభుత్వం దాడులు ఆపాలి

**గ్రామీణ ప్రాంతాల్లో పి.ఎం.పి సభ్యులు అనేక సేవలు చేస్తున్నారు**

**ఐఎంఏ సభ్యులు కావాలని పి.ఎం.పి సభ్యులపై దాడులు చేస్తున్నారు**

**తెలంగాణ పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రాజు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వం పి.ఎం.పి అసోసియేషన్ సభ్యులపై చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని సోమవారం పి.ఎం.పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో పీఎంపీ సభ్యుల సేవలు వెలకట్టలేదని అన్నారు. రాత్రి అనక పగలనక అనేక సేవలు చేస్తున్నామన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రథమ చికిత్స చేస్తున్నామన్నారు. కావాలనే కక్ష కట్టి ఐఎంఏ సభ్యులు పీఎంపి సభ్యులపై దాడులు చేపిస్తున్నారని ఆరోపించారు. 30 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పిఎంపి ప్రథమ చికిత్స వ్యవస్థ ఉందని ప్రజలకు ఎన్నో సేవలు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు నర్సింగ్ హెూమ్ లలో ఐదు సంవత్సరాల వృత్తి అనుభవంతో సర్టిఫికెట్ తీసుకున్న వారే అని స్పష్టం చేశారు. అమాయక ప్రజలు బయటకు వెళ్లి పెద్ద దవఖానాలో లక్షలు ఖర్చుచేసి ఆస్తులు అమ్ముకున్న పరిస్థితి ఎన్నో చూశామని తెలిపారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ ఒకరు ఇద్దరు చేసిందానికి వ్యవస్థని తప్పు పట్టడం సరికాదని సూచించారు. దీనిపై జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేయడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యపాల్, రాష్ట్ర కోశాధికారి సాంబశివరావు, జిల్లా కోశాధికారి భోజన్నపాల్గొన్నారు.

## కార్యకర్తల సమావేశానికి రండి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు హాజరు కావాలని మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు మోతె-నడిగూడెం-మునగాల మండలాలకు చెందిన ప్రతి ఒక్కరు నడిగూడెం మండల కేంద్రంలో కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్లో జరిగే సమావేశానికి ముఖ్య అతిథులు భారీ నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు శ్రీమతి పద్మావతి రెడ్డి హాజరైతున్నరని మండలం నుంచి ప్రతి గ్రామం నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు....

## వినియోగదారుల హక్కులు, బాధ్యత ప్రచార కార్యక్రమం ప్రారంభం

**అవగాహన కరపత్రాలను ఆవిష్కరించిన వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ మానస**

**వినియోగదారుల హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి**

**వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో "వినియోగదారుల హక్కులు, భాధ్యతలు" అనే ప్రచార కార్యక్రమం ప్రారంభం అయింది. నిజామాబాద్ వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం. మానస వినియోగదారుల హక్కులను తెలిపే పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.., పుట్టిన ప్రతీ వ్యక్తి మరణించేంతవరకు అందరూ వినియోగదారులుగా పరిగణింప బడుతారని, ఈ క్రమంలో వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం అందరికీ సంక్రమించిన ఆరు హక్కులైన వస్తు సేవలపై పూర్తి సమాచారం పొందే హక్కు, వస్తు సేవలను ఎంపిక చేసుకొనే హక్కు, వస్తు, సేవలపై పూర్తి రక్షణ పొందే హక్కు, తగిన నష్టపరిహారం పొందే హక్కు, విధాన నిర్ణయాల్లో ప్రాతినిధ్యం వహించే హక్కు, వినియోగదారుల విద్యను పొందే హక్కు లపై చైతన్య వంతులైన వినియోగదారులు ఎటువంటి మోసాలకు గురి కారని అన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రతీ జిల్లా కేంద్రంలో వినియోగదారుల కమీషన్ (కోర్టు) లు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, సాయి రెడ్డి పాల్గొన్నారు..

## అనుమతి లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**జిల్లా విద్యాశాఖ నుంచి ఎలాంటి పర్మిషన్లు లేకుండా నడుస్తున్న కొన్ని కోచింగ్ సెంటర్లు**

**ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న కోచింగ్ సెంటర్లు జిల్లా విద్యాశాఖ నుంచి ఎలాంటి పర్మిషన్లు లేకుండా నడిపిస్తున్న కోచింగ్ సెంటర్ యాజమాన్యలపై జిల్లా విద్యాధికారి , మండల విద్యాధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న కొన్ని కోచింగ్ సెంటర్లు విద్యాశాఖ నిబంధనలకూ విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్లు రాగానే విచ్చాలవిడిగా రాష్ట్ర ప్రభుత్వ జిల్లా విద్యాశాఖ అనుమతులు లేకుండానే నిబంధనలు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని నిరుద్యోగులు, విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆయన అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులకూ వల వేసేందుకు తప్పుడు ర్యాంకులతో,కరపత్రలు,ఫ్లెక్సీలతో తప్పుడు ప్రచారం కొనసాగిస్తున్న కోచింగ్ సెంటర్లనూ వెంటనే సిజ్ చేయాలని ఆయన జిల్లా ఉన్నత అధికారులనూ,జిల్లా విద్యాశాఖ అధికారులనూ కోరారు,లేని పక్షంలో తప్పుడు ప్రచారం చేస్తున్న కోచింగ్ సెంటర్లపై మా ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారూ.

## ఉద్యోగ విరమణ సహజమే

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్**




టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

ఉద్యోగ విరమణ సహజమే అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ భరత్ అన్నారు. శంకర్‌పల్లి పట్టణంలో ఎస్ఎం ఫంక్షన్ హాల్ లో కొండకల్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రఫీకా బేగం (ఎల్ఎఫ్ఎల్) పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతి భీమ్ భరత్ హాజరయ్యారు. మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రేయోభిలాశులు శాలువాతో సత్కరించి సన్మానించారు. జ్యోతి భీమ భరత్ మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను కొనియాడుతూ.. భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. రఫీకా బేగం మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపి తన యొక్క పాఠశాలల జీవితాన్ని గురించి తన అనుభవాలను తెలియజేశారు. కార్యక్రమంలో చేవెళ్ల బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమ్య రెడ్డి, మండల అధ్యక్షురాలు నాగమణి, జనరల్ సెక్రెటరీ ప్రత్యూష రెడ్డి, మున్సిపల్ అధ్యక్షురాలు అమృత, వైస్ ప్రెసిడెంట్ పుష్పమ్మ, ఉపాధ్యాయులు మంజుల, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జీవనజ్యోతి, టి యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లచ్చిరాం, రఘునందన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ జిహెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు జయసింహారెడ్డి, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, టీయుటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవిడ్, మునీర్ పాషా, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఊరెల్ల విఠల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరరావు, టిపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, జంగయ్య, టియుటిఎఫ్ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, శ్రీనివాస్ చారి, టీఎస్యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఉదయ శ్రీ, కృష్ణ, టియుటిఎఫ్ జిల్లా సహధ్యక్షులు నారాయణ, టి యు టి ఎఫ్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, వక్త మొగులయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాజు, రాజు, జగదీశ్వర్, రాము శర్మ, రంగనాథం, అంజయ్య, కృష్ణగౌడ్, శివకుమార్, సరస్వతి, కాంచన లక్ష్మీ,



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 16-04-2024



# బాన్సువాడలో బారాస పట్టణ రూరల్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం..

## పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

జహీరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ మున్సిపాలిటీ, బాన్సువాడ రూరల్ మండల బారాస పార్టీ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంమాజీ శాసనసభ సభాప.తి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన బాన్సువాడ పట్టణంలోని మీనా గార్డెన్ లో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ , బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ,పోచారం సురేందర్ రెడ్డి ,రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు డి అంజిరెడ్డి, బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షులు బద్యానాయక్, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు హాజరు కాగా ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..గత శాసనసభ ఎన్నికలలో బాన్సువాడ పట్టణంలోని 28 బూతులలో బారాస పార్టీకి మెజారిటీ వచ్చింది. డబుల్ బెడ్ రూం ఇళ్ళ కాలనీ వాసులు వెయ్యి ఓట్ల మెజారిటీ ఇచ్చారు.అదేవిధంగా బాన్సువాడ రూరల్ మండలంలో కూడా 6000 ఓట్ల మెజారిటీ వచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విదంగా మెజారిటీ ఇచ్చి ఉంటే బారాస ప్రభుత్వం మళ్ళీ వచ్చేది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసి ఆశపడి ప్రజలు ఓట్లు వేశారు. కానీ ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ



ఇంతవరకు హామీలు అమలు కాలేదు.రైతుబంధు ఎకరాకు రూ. 15,000, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు.అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 ఇస్తామన్నారు. కళ్యాణలక్ష్మీ పథకంలో తులం బంగారం ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు. రుణమాఫీ రెండు లక్షలు చేస్తామన్నారు. ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు. హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి. కర్రు కాల్చి వాత పెట్టాలి.పాలిచ్చే బర్రెకు గడ్డి వేయకుండా గొడ్డు బర్రెకు గడ్డి వేసినట్లు ప్రజలు మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు.బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరైతే అందులో 10,000 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది. దొంగలు కలిసి పంచుకున్నారు.గతంలో నా వెంట ఉన్న కొంతమంది నాయకులు రెండు, మూడు లక్షల రూపాయలకు ఆశపడి ఈమధ్య కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్ళారు. వాళ్ళు స్వార్థం కోసమే పార్టీ మారారు.బాన్సువాడ నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు నన్ను ఆశీర్వదించారు. ఏడు సార్లు గెలిపించారు.నన్ను ఇన్నాళ్లూ ఆదరించిన, అభిమానించిన ప్రజలకు నా తర్వాత కూడా అండ ఉండాలనే ఉద్యేశంతో పోచారం భాస్కర్ రెడ్డి ని నా వారసుడుగా నిలబెట్టాను. ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత నాపై ఉన్నది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రొటోకాల్ లో లేని వ్యక్తులు ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారికంగా పాల్గొంటూ అల్లరి, చిల్లర పనులు చేస్తున్నారు.మర్యాదగా ఉండాలి, మంచి పనులు చేయాలి. రెచ్చగొట్టే పనులు చేస్తే మాత్రం ఊరుకోం అని హెచ్చరిస్తున్నా.జహీరాబాద్ బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ మంచి మనిషి. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. మొదటి నుండి కేసీఆర్ తో ఉన్నారు.బోదన్ నుండి బాన్సువాడ మీదుగా పటాన్ చెరువు వరకు నూతన రైల్వే లైను వస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది.గాలి అనిల్ కుమార్ ఎంపీ గా విజయం సాదిస్తే ఈ రైల్వే లైన్ నిర్మాణం సాకరం అవుతుంది.అందరం కారు గుర్తుపై ఓటు వేసి బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపాలిటీ, రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల బారాస నాయకులు,ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు ,అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎడపల్లిలో మైనర్ బాలిక ఆత్మహత్య





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.ఎడపల్లి మండలానికి చెందిన ఓమైనర్ బాలిక ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మేఘన అనే 14ఏండ్ల బాలిక బోధన్ పట్టణంలో ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతూ ఉంది. మేఘన తండ్రి గత నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందాడు.ఈ క్రమంలో తండ్రి మరణించాడనే మనస్తాపంతో ప్రతీ రోజు బాధపడుతూ ఉండేది.. అంతేకాకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడంతో మదనపడుతూ ఉండేది. గతవారం రోజులుగా తన నోట్ బుక్ లో తనకు సంబంధించిన విషయాలు వ్రాస్తూ ఆదివారం అర్ధరాత్రి ఇంటిముందుగల రేకుల షెడ్డులో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనా సమాచారం అందుకున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సిఐ, ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. బాలిక మృతదేహాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇంట్లో లభ్యమైన 10పేజీల లెటర్ ను పోలీసులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి అన్న ఆదిత్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బిజెపి మ్యానిఫెస్టో అంశాలన్నీ బోగస్

## గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని బిజెపి

## పెద్దపల్లిలో 5లక్షల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపు

## బిజెపి నేత రఘునాథ్ అబద్ధ ప్రచారాలు మానుకోవాలి

## కాంగ్రెస్ నేత,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

టైమ్స్ ఆఫ్ వార్త,మందమర్రి:

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి విడుదల చేసిన మ్యానిఫెస్టో లోని అంశాలన్నీ బోగస్ వని, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు బిజెపి నెరవేర్చలేదని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ఆరోపించారు. పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం ఆయన సతీమణి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పది సంవత్సరాల నరేంద్ర మోడీ బిజెపి పాలనలో దేశం అల్లకల్లోలం అయ్యిందని, అన్ని వర్గాల ప్రజలు ఆగమయ్యారని ఆరోపించారు. దేశంలోని నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిందని, కానీ దేశం ప్రపంచంలోనే నిరుద్యోగంలో అగ్రగామిగా నిలిచిందని ఆరోపించారు. అదేవిధంగా గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇచ్చి, బిజెపి అధికారం కైవసం చేసుకొని, ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదన్నారు.బిజెపి మతం పేరుతో మతాన్ని ప్రోత్సహిస్తూ, మానవత్వాన్ని మంటగల్పుతుందని,సమాజానికి మానవత్వం, మంచితనం ఎంతో అవసరమని తెలిపారు. మతం పేరుతో, అయోధ్య రాముని పేరుతో బిజెపి నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒక్కరికి రాముడంటే ఇష్టమేనని,దేశంలోని ప్రతి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు ప్రతి ఒక్కరు ఎంతో ఆనందోత్సాహాలతో నిర్వహించకుంటారన్నారు. రామ మందిరం, రాముని పేరుతో, దేవుని పేరుతో ఓట్లు దండుకోవాలని బిజెపి నేతలు చూస్తున్నారని, బిజెపి దిగజారుడు రాజకీయానికి ఇది నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర విభజన హామీలను సైతం బిజెపి ప్రభుత్వం నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంపై బీజేపీ కపట ప్రేమ చూపుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసింది, దేశం కోసం త్యాగాలు చేసింది, దేశ అభివృద్ధికి పాటుపడింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తూ, ప్రజలతో మమేకమవుతున్నారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారని గుర్తు చేశారు. పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలందరు గడ్డం వంశీకృష్ణ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఎమ్మెల్యేల పై అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు. పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలందరూ యువ నేత, విద్యవేత, పారిశ్రామికవేత్త అయినా గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని,గడ్డం వంశీకృష్ణ అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యక్తపరిచారన్నారు. గత అసెంబ్లీ



ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 3,50,000 మెజార్టీతో గెలుపొందారని, జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణ 5 లక్షల మెజారిటీతో గెలుపొందడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సింగరేణి గుండె కాయలాంటిదని, సింగరేణికి బొగ్గు బ్లాకులు కావాలని కోరిన బిజెపి ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. అంతేకాకుండా బిజెపి ప్రభుత్వం పదేళ్ల కాలంలో సింగరేణి పై వివక్ష చూపుతూ, సంస్థపై, సంస్థ అధికారులపై దాడులకు గురిచేసిందని విమర్శించారు. కుల నిర్మూలనకు బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశాడని, అంబేద్కరిజాని వ్యతిరేకిస్తున్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా అంబేద్కర్ వాదన్ని అందుకున్నారని విమర్శించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఆదర్శ వివాహం చేసుకున్న వారిపై సైతం బిజెపి నేతలు విమర్శలు చేయడం దీనికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని, గ్యారంటీలతో రాష్ట్రంలోని పేద ప్రజలు బతుకులు బాగుపడతాయని తెలిపారు. గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలుపొందితే సింగరేణికి నూతన బొగ్గు గనులు తీసుకురావడమే కాకుండా నియోజకవర్గంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానిక నిరుద్యోగులకు,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేస్తారన్నారు.దివంగత కాకా వెంకటస్వామి వారసుడిగా వంశీకృష్ణ ఎన్నికల బరిలో నిలిచారని, సింగరేణి గతంలో నష్టాల బాటలో ఉన్నప్పుడు కేంద్రం నుండి 400 కోట్లు నిధులు తీసుకువచ్చి సింగరేణిని కాపాడారని గుర్తు చేశారు. కాకా కుటుంబం నుండివచ్చిన వంశీ గెలుపొందడం ఖాయమని,చెన్నూరు నియోజకవర్గం నుండి గడ్డం వంశీకృష్ణ లక్ష మెజార్టీతో గెలుపు బావుటా ఎగరవేస్తారని తెలిపారు.ఇప్పటికైనా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్,బిజెపి నేతలు కాకా కుటుంబంపై అనవసరపు విమర్శలు మానుకోవాలని, కాకా కుటుంబంపై రఘునాథ్ చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని, వెంటనే ఆ వాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం నరేష్ నేత, మంద తిరుమల్ రెడ్డి పైడిమల్ల నర్సింగ్, ఎండి ఇసాస్, ఒడ్నాల కొమురయ్య, గుడ్ల రమేష్, నామని ముత్తయ్య,రాయబారపు కిరణ్, ఎండి జావిద్ ఖాన్, మహిళా నాయకురాలు బత్తుల సరిత తదితరులు పాల్గొన్నారు.

# కారాగార విస్తరణ గురించి జిల్లాస్థాయి కమిటీ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ గారి అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చెన్నయ్య, సురేశ్ సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కన్వీనర్ గా సీనియర్ మహిళా న్యాయమూర్తి, జైల్ సూపరింటెండెంట్, మహిళా జైల్ సూపరింటెండెంట్ మొదలైనవారు సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న కారాగార విస్తరణ గురించి, రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జైలు విస్తరణ గురించి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశానుసారం ఆర్డర్ తేదీ 30-01-2024, పిటిషన్ సివిల్ నెంబర్ 406/2013 మరియు జైలు మాన్యువల్ ప్రకారం రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత మహబూబాబాద్ జైలును విస్తరించడం, కొత్తవాటిని ఏర్పాటు చేయడం, అవసరమైన స్థల సేకరణ మరియు ఇతర వనరుల సేకరణ గురించి తెలుసుకొనుటకు ఇప్పటికే స్థాపించబడిన ఇతర జిల్లా జైళ్లను పరిశీలించి తదుపరి సమావేశం ఏర్పాటు చేసే లోగా నివేదికను అందజేయ వలసిందిగా మహబూబాబాద్ సబ్-జైల్ సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాస్ కు సూచించారు.

# కార్యకర్తల సమావేశానికి రండి

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు హాజరు కావాలని మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు మోతె-నడిగూడెం- మునగాల మండలాలకు చెందిన ప్రతి ఒక్కరు నడిగూడెం మండల కేంద్రంలో కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్లో జరిగే సమావేశానికి ముఖ్య అతిధులు భారీ నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు శ్రీమతి పద్మావతి రెడ్డి హాజరైతున్నరని మండలం నుంచి ప్రతి గ్రామం నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# లారీ నీ డి కొట్టిన కారు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె సోమవారం మండల కేంద్రం లోని డి అర్ యన్ కంపెనీ సమీపం లో ఖమ్మం నుంచి సూర్యా పేట వైపు వెళుతున్న కారు అతి వేగంతో వెనుకనుంచి లారీని డి కొట్టడం తో కారులో ఉన్న నలుగురికి గాయాలు కావడంతో 108 వాహనం లో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దరయాప్తు చేస్తున్నట్లు యస్ ఐ యాద వెందర్ రెడ్డి తెలిపారు.

# ఓటు వేయడంపై స్వీప్ అవగాహన కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారి ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కార్యక్రమాలను, స్వీప్ నోడల్ అధికారి జినుగు. మరియన్న ఆధ్వర్యం లో... మున్సిపాలిటీ కార్యాలయం నందు ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎలాంటి ప్రలోభాలు లొంగకుండా ఓటు వేయడం, ప్రజాహిత ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును వేయడం. అలాగే నూటికి నూరు శాతం అనగా శత శాతం ఓటింగ్ జరుగుట, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామైనా ప్రతి అంశాన్ని ఓటరు కు అవగాహన చేస్తూ ఓటు హక్కుని సద్వినియోగం చేసే దిశగా ప్రజలకు అవగాహన చేయడంలో భాగంగానే మార్కెట్, రైల్వే స్టేషన్ ,బస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ వారి సాంస్కృతిక కళా బృందాలతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం రవీందర్ గౌడ్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# సిఎంఆర్ నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు.సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మండల తహశీల్దార్ చంద్రశేఖర్ లతో కలిసి పట్టణంలోని పాతబస్టాండ్ వెంకటేశ్వర రైస్ మిల్, వాసవి రైస్ మిల్లులు, ఆదిల్ పేట గ్రామంలో గల నీలం బ్రదర్స్ మోడ్రన్ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలోని రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా మిల్లు యజమానులు, అధికారుల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సిఎంఆర్ ప్రక్రియలో భాగంగా రా రైస్ మిల్లులు ప్రతి రోజు 1 ఎసికె , బాయిల్డ్ రైస్ మిల్లులు 2 ఎసికె పూర్తి చేయాలని, 2023-24 ఖరీఫ్ సంబంధిత లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టుల వద్ద వరిధాన్యం పొరుగు రాష్ట్రాల నుండి జిల్లాలోనికి రాకుండా, జిల్లా నుండి బియ్యం పొరుగు రాష్ట్రాలకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైతుల నుండి నిబంధనల మేరకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి ధాన్యాన్ని ట్యాగింగ్ కలిగిన రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా తరలించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో రైస్ మిల్లుల యజమానులు త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-04-24)f_times of varha main (13-2).qxd 4/16/2024 7:49 AM Page 5



# భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపే ధ్యేయంగా ఇబ్రహీంపట్నం నియోజక వర్గం మన్నెగూడ తుర్కయంజాల్ లోని జిఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్ లో సోమవారం ఇబ్రహీంపట్నం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం భూపతి గల్ల మహిపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్రంలో నియంత కుటుంబ పాలన కొనసాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టి గద్దె దింపడం కోసమేనని, ఖేల్ కతం దుకాణం బంద్ అంటూ విరుచుకుపడ్డారు. నాడు పార్టీని వీడి వేరే పార్టీలో చేరింది కూడా కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం కోసమే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుందని భావించిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో తెలంగాణ దోపిడీకి గురైందని, మళ్లీ తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు.మల్ రెడ్డి రంగారెడ్డికి ఎమ్మెల్యే టికెట్ విషయంలో రెండుసార్లు అన్యాయం జరిగిన మాట వాస్తవమే అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలు కావడం బాధాకరం అన్నారు. అయినా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజల అండదండలతో మళ్లీ ఇబ్రహీంపట్నం గడ్డపై పోటీ చేసి విజయ దుందుభి మ్రోగించి అసెంబ్లీలో అడుగు పెట్టారన్నారు. భవిష్యత్తులో మల్ రెడ్డి రంగారెడ్డి ఉన్నత పదవులు అలంకరిస్తాడనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డికి మునుగోడు కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కువ మెజార్టీ ఇస్తారు లేక ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కార్యకర్తలు ఎక్కువ మెజార్టీ ఇస్తారో చూద్దామన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకునిగా సేవలందించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలంటే అత్యధిక ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటానని నమ్మకంతో తనకు భువనగిరి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు చేరువయ్యా అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఎంపీ అభ్యర్థులు కరువయ్యారని ఎద్దేవా చేశారు. అనంతరం ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి 6 గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు 24 గంటలు కష్టపడుతున్నారని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. సచివాలయంలో ప్రతి శాఖలో లక్షల కోట్ల రూపాయల అప్పులు పేరుకుపోయి ఉన్నాయన్నారు. ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గాడిలో పెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు నడుము కట్టారన్నారు. అలాగే తనను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కురుమ శివకుమార్, జెడ్ పి టి సి బింగి దేవదాస్ గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ చామ విజయ శేఖర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సిహెచ్ భాస్కర్ చారి, కౌన్సిలర్ జోర్క శ్రీరాములు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఎస్పిలో చేరిన బిఆర్ఎస్ నాయకురాలు పంజా కల్పన

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం తొర్రూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకురాలు సోమవారం హైదరాబాద్ లోని బిఎస్పి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సమక్షంలో ఆయన చేతుల మీదుగా బిఎస్పి పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అనంతరం బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆమెకు బిఎస్పి పార్టీ ప్రాథమిక సభ్యత్వం అందించారు. ఈ సందర్భంగా పంజా కల్పన మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ తనకు ఎన్నోసార్లు ఆశచూపి అనేకసార్లు అవకాశాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసి, వంచనకు గురి చేసిందన్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి దయాకర్ రావు తనకు తీరని రాజకీయ అన్యాయం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్పనతో పాటు అనేకమంది బిఎస్పి పార్టీలో చేరారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బిఎస్పి పార్టీకి మద్దతు పలుకుతూ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సెంట్రల్ కో-ఆర్డినేటర్ ఎం.బాలన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్.అనితా రెడ్డి, మెడి ప్రియదర్శిని, వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జీలు శనిగరపు రాజు, దార్ల శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి మాజీ బీజేడీ ఎంపి

న్యూఢిల్లీ: మాజీ బీజేడీ (బిజూ జనతాదళ్) ఎంపి ప్రభాస్ కుమార్ సింగ్ సోమవారం బీజేపీలో చేరారు. లోక్‌సభ ఎన్నికలు కొద్దిరోజులుండగా పార్టీ ఫిరాయించడం విశేషం. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని ఆయన ప్రశంసిస్తూ, ఒడిశా ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్ నడిపే బీజేడీని తీవ్రంగా విమర్శించారు. ఆ పార్టీలో హోదా, ఆత్మగౌరవం లేదని విమర్శించారు. ఆ పార్టీలో ఒడియా అస్తిత్వం,సంస్కృతి వారసత్వం కరువైందని, ఒడిశా లోని బర్గాడ్ స్థానానికి గతంలో ప్రాతినిధ్యం వహించిన ప్రభాస్ కుమార్ సింగ్‌కు బీజేపీ నేషనల్ జనరల్ సెక్రటరీ తరుణ్ చుగా, ఇతర బీజేపీ సీనియర్ నేతలు స్వాగతం పలికారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ నేతలతో కలిసి ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.

## మధు యాష్కి గౌడ్‌కు మాతృవియోగం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్,ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధు యాష్కి గౌడ్ మాతృమూర్తి అనసూయ(86) కన్నుమూశారు. సోమవారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 లోని మధుయాష్కి నివాసంలో ఎలాంటి కదలికలు లేని స్థితిలో ఉన్న ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. వృద్ధాప్య సమస్యలతో గత కొంతకాలంగా ఆమె బాధపడుతున్నట్లుగా తెలుస్తుంది. మధ్యాహ్నం మూడు గంటల వరకు బంజారాహిల్స్ లోని వారి నివాసంలో ఉంచి తరువాత ఆమె మృతదేహాన్ని హయత్ నగర్ లోని ఆమె స్వగృహానికి తరలించి సందర్శకుల కడసారి చూపు కోసం హయత్ నగర్ లోని మధు యాష్కి స్వగృహానికి ఆమె మృతదేహాన్ని తరలించారు.ఈ సందర్భంగా పలువురు మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ రాజకీయ నాయకులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడు కు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తాను జాతీయ నేతగా ఎదిగేందుకు తన మాతృమూర్తి నేర్పిన క్రమశిక్షణ, ఉన్నత చదువులు అభ్యసించేందుకు అందించిన ప్రోత్సాహంతోనే తాను నేడు ఈ స్థాయిలో ఉన్నానంటూ మధు యాష్కి గౌడ్ తన తల్లితో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారు. అనంతరం ఆమె పార్థివ దేహాన్ని స్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.

# తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం

### వాహనదారులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని పోలీసులు

### తక్షణమే రోడ్డు ఇరుపక్కల ఆటోలు,టూ వీలర్స్,నిలపకుండా చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డులో ఇరుకుగా మరోపక్క వాహనాలు నిలవడంతో బస్సులకు, ట్రాక్టర్లకు, డీసీఎంలకు రాకపోకలకు అంతరాయం, ఈ రోడ్డు ఇరుకులోనే ప్రమాదాలు తక్షణమే షాపుల వెంబడి ద్విచక్ర వాహనాలను, ఆటో లను తొలగించాలి గగ్గోలు పెడుతున్న బడి పిల్లల తల్లిదండ్రులు తుంగతుర్తి మండలం లోని మెయిన్ సెంటర్ వద్ద మూడు రోడ్లు కలిసే వద్దనే ఇరికాటంగా బస్సులు డీసీఎంలు ట్రాక్టర్లు ఒకేసారి రావడంతో ఇరుకుగా ఉండడంతో ద్విచక్ర వాహనాలు వెళ్ళలేక. బడి పిల్లలు పాదాచారులకు ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారు. చోద్యం చూస్తున్న పోలీస్ శాఖ, తుంగతుర్తి పట్టణం లోని పలు షాపుల ముందు ద్విచక్ర వాహనాలు భారీగా ఉండడంతో మెయిన్స్ సెంటర్లో బస్సులు ఆగే పక్కనే వాహనాలు ఆపడంతో రోడ్డు ఇరుకుగా ఏర్పడడం ప్రమాదాలకు గురవుతున్నాయని ద్విచక్ర వాహనదారులు. బడి పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ఈ మెయిన్ సెంటర్ కు రాగానే ఏదో ఒక వాహనం ఎవరికో ఒకరికి తగిలియడం ఆపై ప్రమాదాలు జరగడంతో పాదాచారులకు ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఎన్నోసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పత్రికలలో వచ్చినప్పటికీ పోలీస్ శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.. ఈ సెంటర్లో మూడు పక్కల రోడ్లు ఉండడం అటు నాగారం ఇటు మద్దిరాల మరోపక్క వెంపటి తొర్రూర్ రోడ్డు ఉండడంతో షాపుల వద్ద హోటల్ ల వద్ద ద్విచక్ర వాహనాలు భారీగా నిలబడడంతో పెద్ద వాహనాలకు ఇబ్బంది పడుతూ ఎన్నోసార్లు ఈ సెంటర్లో యాక్సిడెంట్లు అయినప్పటికీ వాహనదారులు పద్ధతి ప్రకారంగా రోడ్డు వెడల్పు ఉన్న వద్ద వాహనాలను పెట్టుకోవాలని మెయిన్ రోడ్డు పై వాహనాలు పెట్టకూడదని పోలీసులు ఎన్నోసార్లు చెప్పినప్పటికీ వారు ఉన్నంతసేపే మాత్రం వాహనాలు నిలపకపోవడం ఆ తర్వాత షాపుల పక్కనే రోడ్లపైనే ద్విచక్ర వాహనాలు ఆటోలు పలు గ్రామాలకు ప్రయాణం చేసే ప్రజలు చిత్తడిగా ఉండడంతో ప్రమాదాలు ఏర్పడుతున్నాయని తక్షణమే పోలీసు శాఖ వారు ఈ మెయిన్ రోడ్డు పై ఒకపక్క ఆటోలు మరోపక్క ద్విచక్ర వాహనాలు లేకుండా ప్రమాదాలు జరగకుండా కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జహంగీర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల పరిధి లోని తిమ్మాపురం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా పార్లమెంటులో ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించి ఆ పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రగల్బాలు పలుకుతోందన్నారు.బీజేపీ పదేండ్ల పాలనలో మహిళలపై లైంగిక దాడులు,వేధింపులు,దళితులపై దాడులు నిత్యకృత్యమయ్యాయని విమర్శించారు.నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుల బతుకులు భారంగా మారాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టి నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని,సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, సీఐటీయూ మండల కార్యదర్శి ఎల్లంల ఐలయ్య,గ్రామ కార్యదర్శి మద్ది రాజయ్య పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి : సిహెచ్ఓ చరణ్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం



మండల పరిధిలోని కొమ్మాల ఉపాధి హామీ కార్మికులకు,ఐకేపీ కార్మికులకు,వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తల గురించి వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 6 గంటల నుంచి 11గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం,శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం,మగతగా ఉండడం,పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్ళడం జరుగుతుంది అని వివరించడం జరిగింది. తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ,నిమ్మ రసం,కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం, టోపి, గొడుగు, తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు,రేషన్ డీలర్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వర్షిత, నారాయణమూర్తి పంచాయతీ కార్యదర్శి జి కవిత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్సై ఎస్ కే యాకూబ్

టైమ్స్ ఆఫ్ వార్త- జాజిరెడ్డిగూడెం



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మద్యం డబ్బులు తరలిస్తూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎస్.కె యాకూబ్ ఫ్లయింగ్ స్కాట్ దారం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నకిరేకల్-తానంచర్ల జాతీయ రహదారిపై వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు ప్రజలు 50 వేలకు పైబడి నగదు ఉంటే ఎలాంటి పత్రాలు లేకపోతే వాటిని సీజ్ చేస్తామని వారన్నారు.గ్రామాల్లోకి మద్యం,డబ్బులు తరలిస్తే వారిపై చర్య తీసుకుంటామని పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని అక్రమాలకి పాల్పడకుండా చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేస్తామని ఎలాంటి అనుమతులు లేకుండా నగదు, బంగారు ఆభరణాలు తరలిస్తే వారిపై సీజ్ చేసి కేసు నమోదు చేసి అధికారులకు అప్పగిస్తామని వారన్నారు.ఈనెల కార్యక్రమంలో ఎస్సై ఎస్.కె యాకూబ్,అధికారి దారం శ్రీనివాస్,ఏఎస్ఐ రామలింగయ్య,పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
16-04-2024


# కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





టైమ్స్ఆఫ్ వార్త–ఉమ్మడి వరంగల్ జిల్లా:

జాఫర్గఢ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ సింగపురం ఇందిరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలందరూ సమిష్టిగా కలిసి, అన్ని గ్రామాలలో సైనికుల వలె కష్టించి, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే తెలంగాణలో అభివృద్ధి బాగుంటుందని, బిజెపి పార్టీ అవలంబిస్తున్న పనులు ఇక్కడ ప్రజలకు నచ్చడం లేదని, ప్రజలు దేశంలోను రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుస్తుందని అన్నారు. కార్యకర్తలు బూతుల వారిగా కొత్త పాత విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి వరంగల్ పార్లమెంట్ సీటును రేవంత్ రెడ్డికి, కేంద్రంలో రాహుల్ గాంధీకి కానుకగా పంపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఐలయ్య, అన్న పోయిన బిక్షపతి, కట్ట మనోజ్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్, అన్న బ్రహ్మారెడ్డి, పిఎసిఎస్సి చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మాజీ జడ్పిటిసి సదయ్య గౌడ్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీలు...!




టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని జయ్యారం, మన్నె గూడెం గ్రామాలలో సోమవారం మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మండలంలోని నర్సరీలు సందర్శించి నర్సరీలు కు సంబంధించి వనసేవక్ సేవలు చాలా సంతృప్తికరంగా ఉన్నవి అని తెలిపారు. అనంతరం చిన గూడూరు, జయ్యారం చలివేంద్రం కేంద్రాలను సందర్శించినారు, వారి వెంట ఎంపీడీవో రామారావు, ఎంపీ ఓ కిన్నెర యాకయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 39.33లక్షల మందికి గ్యాస్ రాయితీ



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలువ చేస్తున్న మహాలక్ష్మి వంటగ్యాస్ పథకానికి అనుహ్య స్పందన లభించింది. ఈ పథకం కింద రూ.500కు వంటగ్యాస్ రాయితీ కింద ఇప్పటివరకూ 18.86లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకాన్ని ఉపయోగించుకున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఈ పథకం కింద ఈ నెల 13నాటికి 21.29లక్షల మందికి రూ.59.97కోట్లు సబ్సిడీ ఇచ్చినట్టు తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా 39.33లక్షల మంది గ్యాస్‌వినియోగదారుల రూ.500కు సిలిండర్ పథకానికి అర్హులుగా గుర్తించినట్టు పౌరసరఫరాల శాఖ వెల్లడించింది.

# 14 ఎంపీ సీట్లు గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రి చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)..

నువ్వు బంగ్లా రాజకీయాలు చేసే దొరసానివి. పూటకో పార్టీ మార్చే దొరసానివి. మక్తల్‌లో శ్రీహరిని ఓడించి.. సొంత పార్టీ అభ్యర్థి జలంధర్‌రెడ్డిని కాదని తమ్ముడు రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని చూసిన ముదిరాజ్‌ల వ్యతిరేకివి. గద్వాలలో యాదవ సోదరి సరితను ఓడించి అల్లుడిని గెలిపించేందుకు బంగ్లా రాజకీయాలు చేశావు.." అని ఆరోపించారు. డీకే అరుణకు పదవుల మీద ఉన్న ప్రేమ అభివృద్ధి మీద లేదని విమర్శించారు. వంద రోజుల్లో చాలా పనులు చేశాం. ఇంకా చేయాల్సినవి ఉన్నాయి. నారాయణపేట గడ్డపై నుంచి రాష్ట్రంలోని 69 లక్షల మంది రైతులకు మాట ఇస్తున్నా. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. ఏకకాలంలో, ఏకమొత్తంలో రుణమాఫీ చేసే బాధ్యత నాది. వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం. రుణమాఫీ కూడా చేసి తీరుతాం.

# యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మార్త వెంకటేశం

**ప్రధాన కార్యదర్శిగా కోట మల్లారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక**

**ప్యాడి కొనుగోలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తాం**

**ఎఫ్ సి ఐ గోదాంములలో మిల్లర్లకు స్థలాలను కేటాయిస్తే సకాలంలో బియ్యాన్ని సరఫరా చేస్తాం**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల నుండి ప్యాడిని సత్వరమే కొనుగోలు చేసేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ సిద్ధంగా ఉన్నామని యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మార్తా వెంకటేష్ తెలిపారు. ఆదివారం స్థానిక వివేరా హోటల్ లో ఏర్పాటుచేసిన జిల్లా రైస్ మిల్లర్ల సర్వసభ్య సమావేం నిర్వహించడం జరిగింది. గత రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలకవర్గం కాల పరిమితి ముగియడంతో ఎలక్షన్ కన్వీనర్ జి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియను నిర్వహించడం జరిగింది. జిల్లావ్యాప్తంగా కలిగి ఉన్న రైస్ మిల్లర్స్ యజమానులు పాల్గొన్నారు. మూడు సంవత్సరాల కాల పరిమితి కలిగిన మిల్లర్స్ అసోసియేషన్ పాలకవర్గానికి ఎన్నికల నిర్వహణ కోసం సమావేశం కాగా, జిల్లాలోని 47 మిల్లర్స్ ఏకగ్రీవంగా కార్యవర్గానికి ఎన్నుకోవడానికి తీర్మానం చేశారు. ఈ మేరకు సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లుల యజమానులందరు అసోసియేషన్ గౌరవ సలహాదారులుగా గంప నాగేందర్ ను ఎన్నుకోగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మార్తా వెంకటేశంను ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా మంచి కంటి భాస్కర్, నూనె వెంకటేశ్వర్లు, జిల్లా వెంకటరమణలు ఎన్నికయ్యారు.అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కోట మల్లారెడ్డి, సహాయ కార్యదర్శులుగా గంప బాలచందర్, మిట్టపల్లి నగేష్, సోమ నరసయ్య, బద్దం జంగారెడ్డి లు ఎన్నికగా కోశాధికారిగ గౌరీశెట్టి అశోక్ లు ఎన్నికయ్యారు. అసోసియేషన్ గౌరవ సభ్యులుగా పాల్వాయి కే.సాగర్, జూలూరు రామ్మోహన్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, అందెల హరీష్ యాదవ్, మదన్ శెట్టి సాయిబాబా, ఇల్లందుల మల్లేష్ గౌడ్, చందా దీక్షిత్, చింతల ప్రశాంత్ ఎన్నికైనట్లు యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికల జి సుదర్శన్ రెడ్డి తెలిపారు.



# కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీని ఓడించండి

టైమ్స్ఆఫ్ వార్త–ఉమ్మడి వరంగల్ జిల్లా:



దేశ కార్మిక వర్గం ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను రద్దు చేసిన మోడీని, బిజెపి పార్టీనీ వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓడించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) తెలంగాణ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి అన్నారు. ఐఎఫ్టియు వరంగల్ – హనుమకొండ జిల్లాల కమిటీ సమావేశంను హనుమకొండ పబ్లిక్ గార్డెన్లో జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రవి హాజరై, మాట్లాడుతూ... 46 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోళ్ల పేరుతో కార్మికులను కట్టు బానిసలుగా మార్చి, కార్పొరేట్ శక్తులకు లాభాలను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కోట్ల మంది కార్మికుల శ్రమ శక్తిని దోచి ముఖ్యంగా ప్రధాని అంబానీ లాంటి గుజరాతి కార్పొరేట్లకు ఎర్ర తివాచీనిపరుస్తూ దేశ సర్వసంపదలను దోచిపెడుతున్నాడని ఆరోపించారు. భక్తి ముసుగులో కార్మిక వర్గాన్ని ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న కుట్రలను చైతన్యయుతంగా ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులను ఒక్క కలం పోటుతో రద్దు చేయడానికి జరుగుతున్న కుట్రలను చేదించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ 76 కనీస వేతన జీవోలను సవరించకుండా పెండింగ్లో పెట్టడం కార్మిక ద్రోహమేనని అన్నారు. కార్మికులపై ఏమాత్రం ప్రేమ గౌరవం, భాధ్యత ఉన్న తక్షణమే ఆ జీవోల అమలుకు గెజిట్ విడుదల చేయాలని రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు చంటి, పరశు రాములు, వెంకన్న, పాణి, బి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జెండాకు తెలంగాణలో ఎజెండా లేదు

**రాముడి గుడి, మోడీ పేరుతో ఒక్క సీటును గెలుచుకోలేరు.**

**పార్లమెంట్ ఎన్నికల్లో అహంకార సీఎంను ప్రజల బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు**

**కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 2014 నాటి పాలనను పునరావృతం చేయనున్నారు**

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

కెసిఆర్ నోరు మెదిపి ఘర్జిస్తే, కెసిఆర్ రైతు పోరుబాట పడితే, రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి కాంగ్రెస్ వంద రోజుల పాలనలో చోటు చేసుకుంటున్న ప్రజా వ్యతిరేక పాలన వాస్తవాలు తెలియకుండా చేసేందుకు, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా రోత పత్రికలు, ప్రసార మాధ్యమాలు రోత కథనాలను ప్రసారం చేస్తుందని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన విశేష ముఖ్య నాయకులకు సభ్యులకు ఉద్దేశించి ప్రసంగిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతే రాజు కావాలని పిలుపు నిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు అహంకారపూరితంగా మాట్లాడుతూ వ్యవసాయాన్ని సంక్షోభంలో నెట్టు తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మశక్యం కాని హామీలన్న విషయాలను నమ్మి ఓట్లు వేసి అధికారంలోకి తెస్తే రాష్ట్ర ప్రజలకు ప్రజా సంక్షేమ పాలన అందించే బదులు 2014 నాటి పరిస్థితులను కల్పించ బోతున్నారని గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి నిశితంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడకుండా కేవలం కెసిఆర్ పై నిత్యం అవాకులు చేవాకులు వల్లిస్తూ ఏడిచే చేతకాని రండలని జగదీశ్వర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజల తమ హక్కుల సాధించుకోవాలంటే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గులాబి జెండాతోనే సాధ్యమని జగదీష్ రెడ్డి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ 100 రోజుల విఫల పాలనపై, అమలు కానీ గ్యారెంటీల తోపాటు 420 హామీలను చర్చకు పెట్టి వారికి అర్థమయ్యేలాగా ప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సీజన్లో రైతులు పండించిన ధాన్యాలను ఐకెపి సెంటర్లలో వరి ధాన్యం రాసులు పోసి, ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేఇస్తానన్న హామీ తో అన్నదాతలు ధాన్యం రాసుల వద్ద పడిగాపులు పడుతున్న కాంగ్రెస్ మంత్రులు గాని ప్రజా ప్రతినిదులు కానీ సందర్శించే టైం వారికి దొరకడం లేదని మాజీ మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రైతుల రక్తాన్ని తాగి వసూలు చేస్తున్న కోట్లాది రూపాయలను ఢిల్లీలోని పెద్దలకు సీఎం రేవంత్ రెడ్డి అంద జేస్తున్నారని ఆరోపించారు. ఈ సీజన్లో పండిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలుచేపిస్తానని జిల్లా మంత్రి ఇచ్చిన హామీ ఆపహాస్య పాలైయ్యారని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈరోజు వరకు మిల్లర్లు చేసే అవినీతిపై సమగ్ర విచారణ జరిపి ఏ ఒక్క రైస్ మిల్ ను సీజ్ చేయించలేని అసమర్థ ప్రభుత్వం అని జగదీశ్వర్ రెడ్డి విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడిగే మొఖం లేకుండా చతికిలపడ్డ అసమర్థులని ఆయన నిశితంగా విమర్శించారు. నాటి కెసిఆర్ ప్రభుత్వాన్ని అపహాస్యపాలు చేసేందుకు చేసిన కుట్రలఎన్ని విఫల కావడంతో, కొత్తగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెర లేపారని ఆయన అన్నారు, కాంగ్రెస్ వంద రోజుల పాలనలో మృతి చెందిన అన్నదాతల లిస్టులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గతంలో అందించడం జరిగిందని వివరించారు. అస్తమానం కెసిఆర్ లాగు ఉడపీకుతా అని సబికుల ముందు ఊదరగొట్టే ఉపన్యాసలిస్తూ సీఎం ప్రజలకు మభ్య పరుస్తున్న ఆయనకు ప్రజలే ఆయన లాగును పార్లమెంట్ ఎన్నికల్లో ఊడ పీకుతారని ఆయన జోష్యం చెప్పారు. మంత్రులు పోటీపడి కెసిఆర్ కు రండ అని, మరొకరేమో 100 మీటర్ల లోతు బొంద పెడతానని, ఎవరి లాగులను ఎవరు ఊడదీస్తారో ప్రజలే పాలమెంటే ఎన్నికల్లో చెప్పబోతున్నారని ఆయన జోష్యం చెప్పారు. పది సంవత్సరాల లో ప్రజా సంక్షేమ పాలన అందించిన కెసిఆర్ రంగన్న.. మూడున్నర నెలల్లో ఎటువంటి అభివృద్ధి పనిని ప్రజలకు అందించలేని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రండ నా అని ప్రజలు గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ పార్టీలైన భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ దొందు దొందేనని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి కుర్చీ గల్లంతుక్యామ మల్లేశం యాదవ్ అధికారంలో వచ్చిన కాంగ్రెస్ మంత్రులు ప్రజాసేవ మరిచి అహంకాంపూరితంగా వ్యవహరిస్తున్నారని భువనగిరి పార్లమెంట్ డిఆర్ఎస్ అభ్యర్థి క్షేమ మల్లేష్ యాదవ్ ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తాము అని స్వయాన ముఖ్యమంత్రి ప్రకటించడం హేయమైన ప్రకటన అని అన్నారు. కెసిఆర్ కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించే మహా నాయకుడు అని. అంతేగాక బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్రంలో 6 ఎంపీ స్థానాలు లో అభ్యర్థులను నిలబెట్టారని ఆయన కొనియాడారు. ఎజెండా లేని బిజెపి జెండాలో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఉడబికాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లోని ఏడు నియోజక వర్గాలలో చోటు చేసుకోవాల్సిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు వస్తారాఆని టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ సవాలు విసిరినారు. ఓటు విలువ గురించి ప్రతి గ్రామ ప్రధాన కూడా లో చర్చ పెట్టాలని, ఓటు ప్రాధాన్యత వివరించాలని, మోసపోతే గోసకు గురవుతామని ఆయన హెచ్చరించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066